# బంగారపు బిస్కట్టు

◆

* రచన; శ్రీ వేముల ప్రభాకరుడు *

◆

డబ్బు తీసుకుని బ్యాంకులోనుండి బయటకు వచ్చాడు బంగారయ్య. హాయిగా నీడలో ఇంటిదాకా ఉండి ఎండలోకి వచ్చాడు సన్నగా చెమటలు పడుతున్నాయి, భుజంపై నున్న తుమాలుతో తుడుచుకుంటూ తిన్నగా రోడ్డువెంట నడసాగించాడు.

అది మిట్ట మధ్యాన్నం వేళకాబట్టి రోడ్డు నిర్మానుష్యంగానే ఉండనవచ్చు. ఒక్క బంగారయ్యమాత్రం చిక్కు బిక్కుమంటూ ఎండలో పడి నడుస్తుండడం చూపి సోడా వద్రాడొకడు బండిని త్రోసుకుంటూ ఆశగా బంగారయ్య వైపు వస్తున్నాడు కాని వాడు చేరువగా వచ్చినా బంగారయ్య డేం పట్టించుకోవడం లేదు. ఆయనకు చాలా అర్జంట్ పనుంది. అది అంతా అర్జంట్ పనని చెప్పడానికి వీలేదు అందుకే చకచకా నడక సాగిస్తూనే ఉన్నాడు.

'అమ్మగారు చెప్పిన సంగతి మరిచిపోయేరు మరీమరీ చెప్పిరమ్మంది' పల్లెనుండి బయలుదేరే ముందు గుమ్మందాకావచ్చి చెప్పిపోయిన పనివాడిమాటలు ఆయన మనసులో తిరుగుతూనే ఉన్నాయి. అందుకే నడక వేగం పెంచాడు: కాని ఎదురుగా ఎండ ఆయన మొగం మీద పడి బాధపెడుతుంది. ఆ బాధనుండి తప్పించుకోడానికి కొద్దిగా తలక్రిందికి పంచాడు.

ఆశ్చర్యం! ఆయన నడక ఆగిపోయింది. ఆయన దృష్టి నిలిచిపోయింది. గుండె గుబగుబలాడింది, చెమట జోరు హెచ్చింది. ఒకసారి చుట్టూ పరికించి చూశాడు. కొద్ది దూరంలోనే ఒక వ్యక్తి. లుంగీ కట్టుకొని నైలాన్ షర్టు తొడుక్కొని ఉన్నాడు. గుబురుమీసాలు గడియారం పెట్టుకున్న చేతివి ప్రక్కనే ఉన్న సైకిలు సీటుపైమోపి నిలబడి ఉన్నాడు. పైనుండి చెట్టు నీడపడుతుంది.

బంగారయ్య హృదయంలో ఆందోళన ప్రారంభమయింది. ఆయన తనను పరికిస్తూనే ఉన్నాడనిపించింది. గుండెపై ఒక చేతిని వేసికొని మళ్ళీ ఆ చెట్టుక్రిందున్న మనిషిని పరిశీలనగా చూశాడు. కొంపమునిగింది. ఆయన తనవైపే చూస్తున్నాడు. అంతే కాదు తనవైపుకే కదలి వస్తున్నట్టున్నాడు.

బంగారయ్య మనసు తొందర పెడుతుంది. అటునుండి దృష్టిని మరల్చి మొదట తన దృష్టి నిలిచిపోయిన వైపు చూశాడు, తళతళా మెరిసిపోతుంది బంగారపుబిస్కట్టు. కాని ఆయన కళ్లు మెరిసిపోతున్న ఆ బిస్కట్టు వైపు ఎక్కువసేపు చూడలేకపోయాయి, గబుక్కున వంగి బంగారపు బిస్కట్టుపైపడి పరావర్తనం చెందుతున్న సూర్యకిరణాలను తనచేతితో మూసివేశాడు. కాని వణుకుతున్న ఆ చేతిపై ఇంతలోనే మరో బలమైన చేయి పడింది. బలంగా బంగారు బిస్కట్టును పట్టుకోడానికి ప్రయత్నిస్తూనే బంగారయ్య తలెత్తి చూశాడు. చూసిన వ్యక్తే ఆయన.

'అనుకున్నంత పని జరిగిపోయింది' బంగారయ్యమనసు బాధగా మూలగింది

'ఏం చేయనిప్పుడు? ఎలా వీని పీడ వదిలించుకోను. వాని చేయను విడిపించుకుని పారిపోనా? కాని 'వాడు నీకన్నా బలవంతుని లాగున్నాడు తెలుసా?' ఆయన అంతరాత్మ హెచ్చరించింది. మరి ఎలాగా? ఇంకాఇలాగె కొద్దిసేపున్నామంటే మూడవవాని చేయికూడా పడిపోతుంది ఎలా? యెలా?' అని బంగారయ్య మనసు పరిపరి విధాలపోతుంది.

'మిస్టర్ బిస్కట్టును వదుల్తావా లేదా?' ఖంగుమంది గుబురు మీసాలయుని కంఠం,

---

లుతో కాపురముచేస్తున్న ఆ నరపాతకుడిని సమాజం ఏందండించలేదు? ఈ ప్రపంచములో అమాయకురాలయిన నీరజ బ్రతుకు గంగపాలు కావలసిందేనా? మనుష్యుల్లో మానవత్వం నశించి పశువుల్లా ప్రవర్తించే ఈ లోకాన్ని ఏమనాలి? ఆరు నిండుసంవత్సరాలయినా, నీరజ బ్రతుకు ఇంకా చక్కబడలేదు. ఆ భగవంతుడు ఎప్పుడు దయచూపుతాడో? ఇలాగ ఎందరు వనితల జీవితాలు పాడగుచున్నవో కదా?

ఒరేయి. నారాయణగా, నువ్వుచేసిన మంచిపని ఒక అమాయకురాల జీవితము గంగపాలు కాకుండా కాపాడేవు. అదేపదివేలురా? అని రమాకాంత్ చెప్పి కళ్ళంట జలజలమని కారుతున్న కన్నీటని తుడుచుకుంటూ, వస్తానుకా, ప్రొద్దుపోయిందని చెప్పి నిష్క్రమించేడు.

'బంగారపు బిస్కట్టును నేను ముందు చూశాను తెలుసా?' తన అంతరాత్మ ఒప్పుకోకున్నా అనేశాడు బంగారయ్య.

'ఇంకా ఇలాగే ఉన్నామంటే ఇద్దరికీ సున్నేమిగులుంది. ముందీరోడ్డుపై నుంచి అటుప్రక్కకు వెళ్ళి, అక్కడ తేల్చుకుందాం ముందు నువ్వు చూశావో నేను చూశానో అన్న సమస్యను' గట్టిగా బిస్కట్టును పట్టుకున్న బంగారయ్యను లాక్కొని రోడ్డు ప్రక్కకు వెళ్ళాడు. బంగారయ్య ఆయన్నే చూస్తున్నాడు.

'మిస్టర్' బంగారయ్య వైపు గుచ్చిగుచ్చి చూస్తూ 'ఆ బంగారు బిస్కట్టును నీకన్నా నేనేముందు చూశాను తెలుసా? రోడ్డుప్రక్కనుండి నాలుగడుగులు వేసి వచ్చేంతట్లో దానిపై ఏవు చేయివేశావు. కాని నీ చేతిపై నా చేయికూడా పడిందని మరచిపోకు'

'అయితే ముందుగా నాచేయే పడింది, బిస్కట్టు నాకే దక్కాలి' అని ధైర్యం తెచ్చుకుంటూ అన్నాడు బంగారయ్య గట్టిగా.

'ష్...ష్ మెల్లిగా మాట్లాడు అవతల వాడెవడైనా విన్నాడంటే మనిద్దరికీ కాకుండా పోతుంది'

'అయితే మీరేమంటారు మీ దేనంటారా బిస్కట్టు?' బంగారయ్య మెల్లిగానే ప్రశ్నించాడు.

'అని నేనన్నానా? దాన్ని మనిద్దరం చూశాం కాబట్టి చెరిసగం పంచుకుందాం కాదంటావా? అదుగో వారిదగ్గరికెళ్ళి వ్యవహారాన్ని తేల్చుకోవాల్సి వస్తుంది' అల్లంత దూరంలో ఉన్న కానిస్టేబులువైపు చూపిస్తూ అన్నాడు.

బంగారయ్య చల్లబడిపోయాడు. ఆయనకు తెలుసు పోలీసులదాకా వెళ్తే వ్యవహారం ఏమవుతుందో. అందుకే మెల్లగా 'నీవన్నట్టే కానీయ్' అంటూ ఆయనవైపు స్నేహంగా చూశాడు.

ఎదుటి వ్యక్తికూడా ప్రసన్నుడైనట్టున్నాడు 'ఆ... అలాగను నేను నిన్నేం చెడగొడతానా? సగం పంచిస్తాను' అంటూ ఆగిపోయాడు.

'ఆగిపోయావేం?' ప్రశ్నించాడు బంగారయ్య.

'పంచుకోవడమంటే యెలాగోయ్! యే కంసాలి దగ్గరికైనా వెళ్ళామంటే ఈ మన వ్యవహారం బయటపడుతుందేమోనని భయం'

'ఔనండీ మీరన్నదీ నిజమే యేదో అదృష్టవశాత్తు మనకు లక్ష్మియే యెదురైవచ్చింది దాన్ని తెలివిగా దక్కించుకోవాలగాని ఔరవిడు గూడదు'

'ఔర విడుచుకో గూడదన్నావా? అయితే విను. బిస్కట్టు దాదాపు మూడు వెయ్యైనా ధరచేస్తుంది కదా! మనిద్దరిలో యెవరైనా ధరకు పట్టుకుందాం ఏమంటావు' ప్రశ్నార్థకంగా బంగారయ్య వైపుచూశాడు.

'చాల మంచి మాటన్నారండీ మీ కిష్టమయితే నేనే ధరకు పట్టుకుంటాను. ఎందుకంటారా, నేనీ బంగారం కొనడాని కోసమనే అలా షాహుకారువద్దకు వెళుతున్నాను. కాని అదృష్టం బాగుండీ, బయలుదేరిన గడియే మంచిదై అదే నాకెదురొచ్చింది కాని......'

'కానీ అని ఊర్కొంటావేం, చెప్పు నీకున్న అనుమానమేంటో?'

'ఆ...అదే లెండీ ఆ బంగారం మీరన్నంత విలువ చేస్తుందా? అని'

'అలా అంటావేమయ్యా దాని విలువనేనన్నదానికి రెట్టింపు ఉండి ఉంటుంది. కాని ఇది కష్టపడి సంపాదించుకున్నది కాదు కాబట్టే వదులుకుంటున్నాను నీ వాటా పోను నా వాటాకు వచ్చే 1500 ఇచ్చేయ్ వెళ్ళిపోతాను

ఎల్లప్పుడూ...
బ్రిందా బనియన్లనే ఉపయోగించండి.



రాయలసీమలో ఏజెంట్లు కావలెను.
: వివరములకు :
**BRINDA HOSIERY MILLS**
DHARAPURAM ROAD :: TIRUUR

అన్నాడు కొంత కోపంగా.

'అబ్బా అలాగంటా రేమండీ! అంత ధరడుగుతే యెలా? ఏదో బీదవాన్ని ఏడువంద లిచ్చుకుంటాను' బుజ్జగింపుగా మాట్లాడసాగాడు బంగారయ్య.

'ఏడ్చావ్ నీ ముష్టి ఏడువంద లెవడిక్కావాలయ్యా? అవే నే నిస్తాను-బిస్కటు నాకు వదిలేయ్'

'రామ! రామ? మీరలా కోపగిస్తే ఎలా? యేదో సర్దుకుపోవాలిగాని'

'అయితే వెయ్యిరూపాయ లివ్వు. అంతకు ఒక్క పైస తక్కువన్నా నే నొప్పుకోను కాదు పోదంటే ఇదుగో నే నిస్తాను తీసుకెళ్లు' అంటూ జేబులో చేయి దూర్చబోయాడు.

'అన్నన్నా అదేం లేదండీ ఆ డబ్బు నేనే ఇచ్చుకుంటాను' అని ప్రక్కకు వెళ్లి రూపాయలు లెక్కించి తెచ్చిన బంగారయ్యను చూసి నవ్వుతూ' అయ్యా మీవద్ద డబ్బెక్కువున్నదంటే లాక్కెళ్తా ననుకున్నారా?' అన్నాడు.

'రామ...రామ...మీరలాంటి వారని నే నన్నానా? యేదో బస్సు చార్జుల మాత్రం తీసి ప్రక్కనుంచుకొని మిగతవి మీ కిచ్చేస్తున్నా నంటే?'

'ఫర్వాలేదు లెండి మరి నేను వెళ్ళొస్తా' నని రూపాయలను ప్రక్క జేబులో కుక్కుకుని 'బంగారుబిళ్ళ జాగ్రత్తగా!' అంటూ సైకిలెక్కి తుర్రున వెళ్ళిపోయాడు.

* * * *

అదో పల్లెలోని ఇల్లు ఊరుకు నడిబొడ్డున ఉంది. ఊళ్ళోని అన్ని ఇల్లకన్నా మెరుగైనదనే చెప్పాలి. ఇంటి ముందున్న వేప చెట్టు వీచే చల్లనిగాలి ఆ ఇంట్లో ఉన్న ఓ మూలగదిలోనికి కూడా చక్కగా వీస్తుంది. ఆ గాలుపు హాయి ననుభవిస్తూ ముక్కాలిపీట మీద కూర్చున్న బంగారయ్య మెల్లగా తన పంచెకు పది ముల్లదాకా వేసి భద్రపరచిన బంగారు బిళ్ళను తీసి కంసాలి చేతిలో పెట్టాడు.

బంగారయ్యకూ, కంసాలికీ! ఓ గజందూరంలో కూర్చున్న కాంతమ్మ అంటే బంగారయ్యగారి భార్యామణి బంగారు బిళ్ళను గుచ్చి గుచ్చి చూడసాగింది.

కంసాలి పెదవి విరిచాడు. ఆయన మొహాన్నే 'ఏమంటాడా?' అని చూస్తున్న బంగారయ్య బావురుమన్నాడు.

'అయ్యో శుభ సమయంలో ఎందుకండీ ఆ యేడుపూ' అని భర్తను మందలించి 'పెదవి విరిచావే కాని నోరు తెరవడం లేదు అసలు సంగతేమిటో వివరించి చెప్పరాదుటయ్యా' అని కాంతమ్మ కంసాలిపై విరుచుకు పడింది.

'ఏముందమ్మా చెప్పడానికీ అయినా వినండీ ఇది బంగారు కాదు కావలిస్తే చూడండీ' అంటూ బరబరా ముందే ఉన్న తన గీటురాయిపై గీశాడు. ఇంకేముంది బంగారయ్య బంగారపు బండారం బయట పడింది.

అంతదాకా బంగారయ్యకే పరిమితమయిన యేడుపు ఆయనగారి సతిమణికి కూడా అంటుకోవడంతో ఆ గదిలో నుండి వచ్చేరోధన తీరాస్థాయి నందుకుంది'


మా ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు హృదయపూర్వకమైన దీపావళి అభినందనలు !!




ఎల్లప్పుడూ...
మోహన్ బీడీలనే
వాడి, ఆనందించండి.
ఒక తూరి వాడితే దాని
విలువ మీకే తెలుస్తుంది.

Regd : No. 251425, B.

: తయారించువారు :

MOHAN BEEDI MUNDY

No. 3, INFENTRY ROAD :: VELLORE.I (N.A)